క్లుప్తంగా

విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వ పోటీలు



వ్యాసరచన పోటీల్లో పాల్గొన్న విద్యార్థులు

అచ్యుతాపురం(అనకాపల్లి): అచ్యుతాపురం శాఖా గ్రంథాలయంలో శనివారం విద్యార్థులకు వ్యాసరచన, వక్తృత్వం, డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. గత నెల 8వ తేదీన ప్రారంభమైన వేసవి శిక్షణ శిబిరాలు ముగింపు దశకు చేరుకున్నాయి. ఈ క్రమంలో విద్యార్థులకు పోటీలు నిర్వహించి బహుమతులను ఈ నెల12న అందించనున్నారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారి కోటేశ్వరరావు, అచ్యుతా స్కూల్ ఏవో నాయుడు, అచ్యుత స్కూల్ ఉపాధ్యాయులు కల్యాణ్, సోషల్ వెల్ఫేర్ టీచర్ సరోజిని, హిందీ టీచర్ విజయ పాల్గొన్నారు.

ఘనంగా ముగిసిన ఏకాహం



అభయాంజనేయస్వామిని దర్శించుకుంటున్న భక్తులు

మునగపాక : స్థానిక అభయాంజనేయస్వామి ఆలయంలో శనివారం ఏకాహం ఘనంగా ముగిసింది. ఆలయ వార్షికోత్సవంలో భాగంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ చైర్మన్ కాండ్రేగుల మణికంఠ భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగు ఏర్పాట్లు చేశారు.

సిరసపల్లిలో పారిశుధ్య డ్రైవ్

మునగపాక : మండలంలోని టి. సిరసపల్లిలో శనివారం పారిశుధ్యం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించారు. కాలువల్లో పేరుకుపోయిన సిల్టు తొలగింపు పనులను సర్పంచ్ మద్దాల ధనలక్ష్మి పరిశీలించారు. గ్రామంలో పారిశుధ్యం, వీధి దీపాలు, తాగునీటి సమస్య తలెత్తకుండా ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామన్నారు.

పారిశుధ్య మెరుగుకు సహకరించండి

కోటవురట్ల : జగనన్న స్వచ్ఛ సంకల్పానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని సర్పంచ్ పైల శ్రీదేవి మంగా ఇందిర భవానీ కోరారు. కె.వెంకటాపురంలో శనివారం పారిశుధ్య డ్రైవ్ నిర్వహించారు. శ్మశాన వాటిక, జెడ్పీ హైస్కూల్ పరిసరాల్లో పేరుకుపోయిన చెత్తను తొలగింపజేశారు. వీధుల్లో పేరుకున్న చెత్తను పారిశుధ్య కార్మికులు సేకరించారు. సర్పంచ్ మాట్లాడుతూ గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దుకోవడానికి సమష్టి కృషి అవసరం అన్నారు.

జంగిల్ క్లియరెన్స్ చేపట్టరూ...



నీలిగుంట వెళ్లే రహదారి

కోటవురట్ల : గ్రామీణ రహదారులు ఇరువైపులా పిచ్చిమొక్కలతో నిండిపోయి ప్రమాదాలకు కారణమవుతున్నాయి. చాలా కాలంగా జంగిల్ క్లియరెన్స్ చేయించకపోవడంతో ఇరుకు రోడ్లలో ఎదురెదురు వాహనాలు కనిపించక ప్రమాదాలకు కారణమవుతోంది. నీలిగుంట, భీమిరెడ్డిపాలెం, పాములవాక, రాజుపేట, లింగాపురం-కొడవటిపూడి రహదారుల్లో ఈ పరిస్థితి ఉంది. అధికారులు స్పందించి జంగిల్ క్లియరెన్స్ చేపట్టాలని పలువురు కోరుతున్నారు.

దుకాణాలు, కల్యాణమండపం లీజుకు బహిరంగ వేలం

అనకాపల్లిటౌన్: జోన్ పరిధిలో ఖాళీగా ఉన్న దుకాణాలు, కల్యాణమండపం, చేపల బజారును లీజు పద్ధతిలో ఇచ్చేందుకు ప్రతీ బుధవారం ఉదయం 11 గంటలకు జోనల్ కార్యాలయంలో బహిరంగ వేలం నిర్వహిస్తున్నట్టు జెడ్సీ పి.వెంకటరమణ శనివారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఆసక్తి కలిగిన వారు కళ్యామండపానికి ధరావత్తుగా రూ.3లక్షలు, చేపలబజారుకు రూ.44వేలు ముందుగా జీవీఎంసీ కమిషనర్ పేరుమీద డీడీ తీసుకుని, వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు. మరిన్ని వివరాలకు జోన్‌కార్యాలయంలో సూపరింటెండెంట్‌ను సంప్రదించాలని ఆయన కోరారు.

సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే పాలన

ఎమ్మెల్యే గొల్ల బాబూరావు

నక్కపల్లి : సచివాలయాల ద్వారా ప్రజల వద్దకే పాలన తీసుకెళ్లిన ఘనత వైఎస్సార్‌సీపీ ప్రభుత్వానిదేనని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. శనివారం పెద దొడ్డిగల్లులో నిర్మించిన నూతన సచివాలయ భవనాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బాబూరావు మాట్లాడుతూ పాదయాత్ర ద్వారా ప్రజల కష్టాలను తెలుసుకున్న ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి గ్రామీణ ప్రాంతాలకు ప్రభుత్వ పాలన చేరువ చేయాలన్న ఉద్దేశ్యంతో సచివాలయ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు వచ్చారన్నారు. 12 రకాల ప్రభుత్వ శాఖల సిబ్బందిని ఈ కార్యాలయంలో అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. తమ పనుల కోసం ప్రజలు మండల కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా వలంటీర్ల ద్వారా సచివాలయంలో సమస్యలు పరిష్కరించే బృహత్తర కార్యక్రమాన్ని ప్రారంభించారన్నారు. దాదాపు 500 రకాల ప్రభుత్వ సేవలు ఇక్కడ పొందేలా రూపకల్పన చేశారన్నారు. ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ సభ్యురాలు కాసులమ్మ, వైస్ ఎంపీపీలు వెలగా ఈశ్వరరావు, వీసం నానాజీ, సర్పంచ్‌లు నాగ అప్పలరాజు, మున్నీసా, ఎంపీటీసీ గొర్ల గోవిందు, బీసీ సెల్ నాయకులు శీరం నర్సింహమూర్తి, శేషారత్నం, మైనార్టీ నాయకులు తాజుద్దీన్, సుబాన్, పీఏసీఎస్ అధ్యక్షుడు తాతబాబు, ఎస్.గోవిందు, ఎంపీడీవో సీతారామరాజు, ఈవోపీఆర్డీ వెంకటనారాయణ, ఏఈ రాజు, ఏపీవో ఈశ్వరరావు పాల్గొన్నారు.

రూ.75 లక్షలతో ఇంటింటికీ కుళాయి

వచ్చే ఎన్నికల్లో మళ్లీ వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం



పెదదొడ్డిగల్లులో సచివాలయం ప్రారంభోత్సవంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బాబూరావు

అధికారంలోకి వచ్చి జగనన్న సీఎం కాకపోతే రాష్ట్రం అధోగతి పాలవుతుందని పాయకరావుపేట ఎమ్మెల్యే గొల్ల బాబూరావు అన్నారు. శనివారం ఆయన పెద దొడ్డిగల్లులో గడప గడపకు ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. సర్పంచ్ విజయలక్ష్మి అప్పలరాజు ఆధ్వర్యంలో కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. ఎమ్మెల్యే ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమపథకాలు ఏవిధంగా అందుతున్నాయో ఆరా తీశారు. గ్రామంలో జల్ జీవన్ మిషన్ పథకం కింద రూ.75 లక్షలతో ఇంటింటికీ కుళాయిలు పథకాన్ని ఆయన ప్రారంభించారు. ఈ నిధులతో నిర్మించిన ఓవర్ హెడ్ ట్యాంకును, కుళాయిల ద్వారా నీటి సరఫరాను ప్రారంభించారు.

నియోజకవర్గంలో రూ.200 కోట్లతో ప్రతి ఇంటికి తాగునీటిని సరఫరా చేసే పనులు శరవేగంగా జరుగుతున్నాయన్నారు. తన హయాంలో ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడం జరిగిందని, ఉద్దండపురం వాటర్‌గ్రిడ్‌కు కూడా తానే బీజం వేసానని, వైఎస్సార్ హయాంలోనే రూ.35 కోట్లు మంజూరు చేయించి పనులు ప్రారంభించడం జరి



ఇంటింటికీ కుళాయిల ద్వారా నీటి సరఫరా విడుదల చేస్తున్న ఎమ్మెల్యే బాబూరావు

గిందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చడం జరిగిందన్నారు. ఈ గ్రామంలో ముస్లిం సోదరుల కోసం మసీదుకు రోడ్డు, తాగునీటి సదుపాయం కల్పించడం జరిగిందన్నారు. మనందరి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు నిరాటంకంగా కొనసాగాలంటే మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి కావాలన్నారు. మరో ఏడాదిలో జరిగే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని జనమంతా ఆశీర్వదించాలన్నారు. ఫ్యాన్ గుర్తుకు ఓటేసి మళ్లీ గెలిపించాలన్నారు. చంద్రబాబు ప్రజలకు మాయ మాటలు చెప్పి మళ్లీ అధికారంలోకి రావాలని కలలు కంటున్నాడన్నారు. చంద్రబాబును నమ్మితే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ ఏనుగుపల్లి రత్నం, జెడ్పీటీసీ కాసులమ్మ, సర్పంచ్ నాగ అప్పలరాజు, వైస్ ఎంపీపీలు వెలగా ఈశ్వరరావు, వీసం నానాజీ, ఎంపీటీసీ గొర్ల దుర్గా గోవిందు, బీసీ సెల్ నాయకులు శీరం నర్సింహమూర్తి, పీఏసీఎస్ యలమంచిలి తాతబాబు, ఎస్.గోవిందు, సింహాచలం దేవస్థానం ఆహ్వానితురాలు శేషారత్నం, మైనారిటీ నాయకులు తాజుద్దీన్, సుబాన్ ఎంపీడీవో సీతారామరాజు, ఈవోపీఆర్డీ వెంకటనారాయణ పాల్గొన్నారు.

శీలప్పన్న చెరువు సుందరీకరణ పనుల పరిశీలన

మునగపాక : మునగపాక గ్రామానికి అవసరమయ్యే మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు అన్నారు. మునగపాకలోని శీలప్పన్న చెరువు పనులతో పాటు మార్కెట్ అభివృద్ధి పనులను ఆయన శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా చెరువును ఆనుకొని పూరిపాకల్లో నివాసం ఉంటున్న నలుగురు నిరుపేదలకు పట్టాలు అందజేశారు. ఆయన వెంట ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, సర్పంచ్ దిమ్మల అప్పారావు, ఎంపీపీ మళ్ల జయలక్ష్మి, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ పిల్లి కనకలక్ష్మి



నిరుపేదలకు ఇళ్ల పట్టాలు అందజేస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

అప్పారావు, ఉప సర్పంచ్ పెంటకోట సత్యనారాయణ పాల్గొన్నారు.

గోవింద్ మృతి పార్టీకి తీరని లోటు

మునగపాక : అనారోగ్యంతో బాధపడుతూ ఇటీవల మృతిచెందిన పల్లపు ఆనందపురం వార్డు సభ్యుడు, వైఎస్సార్‌సీపీ యువజన విభాగం నాయకుడు కర్రి గోవింద్ కుటుంబ సభ్యులను శనివారం ఎమ్మెల్యే రమణమూర్తిరాజు పరామర్శించారు. గోవింద్ మృతి పార్టీకి తీరని లోటన్నారు. చిన్నవయస్సులో అనారోగ్యానికి గురై మృతి చెందడం బాధాకరమన్నారు. గోవింద్ కుటుంబ సభ్యులకు సంతాపం తెలిపారు. గోవింద్ తల్లిదండ్రులు, సర్పంచ్ కర్రి అప్పయ్యమ్మ, పెదబ్బాయి దంపతులను ఓదార్చారు. ఏపీ గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ అచ్చియ్యనాయుడు, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ,ఎం



గోవింద్ కుటుంబ సభ్యులను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

పీటీసీ నానిబాబు,పార్టీ నేతలు కొండలరావు, ప్రకాశరావు, భాస్కరరావు పాల్గొన్నారు.

సుంకపూరులో వెల్లివిరిసిన ఆధ్యాత్మికత

కోటవురట్ల : సుంకపూరు గ్రామం ఆధ్యాత్మిక శోభతో వెల్లి విరిసింది. నూతనంగా నిర్మించిన దేవాలయం ప్రారంభోత్సవం సందర్భంగా ఆధ్యాత్మిక సందడి నెలకొంది. సమరసత సేవా ఫౌండేషన్ ఆధ్వర్యంలో తిరుమల తిరుపతి దేవస్థానం(శ్రీవాణి ట్రస్ట్) ఆర్థిక సహాయంతో దేవాలయాన్ని సుందరంగా నిర్మించారు. తొలుత దేవతామూర్తుల విగ్రహాలను గ్రామంలో అంగరంగ వైభవంగా మేళతాళాలతో ఊరేగించారు. అనంతరం వేద పండితులు శాస్త్రోక్తంగా విగ్రహ ప్రతిష్ఠ చేశారు. హోమం నిర్వహించి శాంతి కల్యాణం నిర్వహించారు. ఈ సందర్భంగా పలు సాంస్కృతిక కార్యక్రమాలు విశేషంగా ఆకట్టుకున్నాయి. తప్పెటగుళ్లు, కోలాటం, భజన ఆకట్టుకు



నూతనంగా ప్రారంభించిన దేవాలయం

న్నాయి. భారీ అన్నసమారాధన చేశారు. ఈ కార్యక్రమంలో పద్మశ్రీ అవార్డు గ్రహీత సి.వి.రాజు, విశాఖ డెయిరీ డైరెక్టర్ శీరంరెడ్డి సూర్యనారాయణ, సమరసత సేవా ఫౌండేషన్ దేవాలయాల జిల్లా ఇన్‌చార్జ్ పాకలపాటి అరవింద్ కుమార్, జిల్లా ధర్మ ప్రచారక్ నక్కా సత్యనారాయణ పాల్గొన్నారు.

108, 104 వాహనాలు తనిఖీ



వాహనాలను, రికార్డులను తనిఖీ చేస్తున్న జోనల్ మేనేజర్ రవి కిరణ్

పాయకరావుపేట : స్థానిక పీహెచ్‌సీలో శనివారం 104 రెండు 108 వాహనాలను తనిఖీ చేపట్టారు. వాహనాలను ఆకస్మాత్తుగా తనిఖీ చేపట్టిన జిల్లా జోనల్ మేనేజర్ రవికిరణ్ ముఖ్యంగా ఎండలు తీవ్రంగా మండుతుండడంతో ఆయా వాహనాల్లో పరికరాలు సక్రమంగా పని చేస్తున్నాయో లేదో సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఇంజిన్‌కి సంబంధించిన పరికరాలు ప్రతిరోజు చెక్ చేసుకోవాలని సూచనలు ఇచ్చారు.

ప్రహరీ నిర్మాణానికి శంకుస్థాపన

ఎస్.రాయవరం : గ్రామస్తులకు వేసవి సమస్య రాకుండా తాగునీరు అందించేందుకు అన్ని రకాల చర్యలు తీసుకున్నట్టు సర్పంచ్ కర్రి సత్యనారాయణ తెలిపారు. గ్రామానికి తాగునీటి సరఫరా జరిగే సంపు వద్ద ప్రహరీ గోడ నిర్మాణానికి శనివారం శంకుస్థాపన చేశారు. పంచాయతీ సాధారణ నిధులు రూ.5 లక్షలు కేటాయించి ప్రహరీ గోడ, సంపు మరమ్మతుల నిర్మాణపనులు చేపడుతున్నట్టు తెలిపారు. గ్రామంలో రక్షిత మంచినీటి పథకం నుంచి నిత్యం తాగునీరు సరఫరా అయ్యేలా చేస్తున్నట్టు చెప్పారు. మరికొన్ని నెలలో జేజేఎల్ఎం పథకం ద్వారా ఏర్పాటు చేసిన పైపులైను ద్వారా కూడా పూర్తి తాగునీరు అందే అవకాశం ఉందని , ప్రభుత్వం ప్రజల



రక్షిత మంచినీటి సరఫరా సంపు వద్ద ప్రహరీ శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్

కనీస అవసరాలు తీర్చేందుకు ప్రత్యేక దృష్టి కేటాయిస్తుందని కొనియాడారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ నాయకులు అద్దేపల్లి బొజ్జన్న, బొండా దివాణం , రాము, వియ్యపు సింహాద్రి పాల్గొన్నారు.

మత్తు పదార్థాలతో యువత పెడదారి

- ఎస్ఐ పాపినాయుడు
- డ్రగ్స్ నిర్మూలనపై స్వచ్ఛంద ప్రతినిధులతో ప్రత్యేక కమిటీ

యలమంచిలి : డ్రగ్స్ నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని యలమంచిలి పట్టణ ఎస్ఐ కె.పాపినాయుడు అన్నారు. జిల్లా ఎస్పీ మురళీకృష్ణ ఆదేశాలు మేరకు యలమంచిలిలో శుక్రవారం డ్రగ్స్ నిర్మూలపై మేధావులు, విశ్రాంత ఉపాధ్యాయులు, స్వచ్ఛంద సేవా ప్రతినిధులు, సోషల్ వర్కర్స్‌తో ప్రత్యేక కమిటీని ఆయన నియమించారు. ఈ సందర్భంగా ఆయన కమిటీతో మాట్లాడుతూ మత్తు పదార్థాలు తిని యువత పెడదారిన పడుతున్నారని, ప్రభుత్వం పోలీసు ఉన్నతాధికారులు ఆధ్వర్యంలో సమాజంలో డ్రగ్స్ నియంత్రణకు వివిధ ప్రత్యేక కార్యక్రమాలు ద్వారా ప్రేరణ కల్పించాలనే లక్ష్యంతో ఈ కమిటీ ఏర్పరిచినట్టు తెలిపారు. ఈ కమిటీలు ముఖ్యంగా యలమంచిలి పట్టణంలో పరిసర



యలమంచిలిలో డ్రగ్స్ నిర్మూలనపై వివరిస్తున్న పోలీసులు

గ్రామాల్లో యువతకు మాదక ద్రవ్యాలు అలవాటు కాకుండా చూడాలని, మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలను అందరికీ వివరించాలని కమిటీకి సూచించారు. ఏడుగురు సభ్యులు ఉండే ఈ కమిటీలో విశ్రాంత అధ్యాపకుడు ఆడారి పూరీ జగన్నాథంను అధ్యక్షుడిగా నియమించారు. కార్యక్రమంలో పట్టణ పోలీసు సిబ్బంది, మహిళా కానిస్టేబుల్ సంతోషికుమారి, సోషల్ వర్క్ సిబ్బంది పాల్గొన్నారు.

13న ఉమ్మలాడలో పోతురాజుబాబు పండగ

పోస్టర్ ఆవిష్కరించిన ఎమ్మెల్యే కన్నబాబు

మునగపాక : గ్రామీణ ప్రాంత సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకోవాలని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) కోరారు. ఉమ్మలాడలో ఈ నెల 13న జరగనున్న పోతురాజుబాబు పండగను ఘనంగా జరుపుకోవాలన్నారు. ఇందుకు సంబంధించిన పోస్టర్‌ను ఆయన శనివారం ఆవిష్కరించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ఉత్సవాల సందర్భంగా గ్రామాల్లో సేవా కార్యక్రమాలు చేపట్టాలన్నారు. సాంస్కృతిక ప్రదర్శనల విషయంలో చట్టాలను గౌరవిస్తూ కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గవర కార్పొరేషన్ చైర్మన్ బొడ్డేడ ప్రసాద్, జెడ్పీటీసీ స్వామి సత్యనారాయణ, సర్పంచ్ గంగ



పోతురాజుబాబు పండగ పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే రమణమూర్తిరాజు

యమ్మ, ఉప సర్పంచ్ రాము, నారాయణరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

రామభద్రరాజు కుటుంబానికి అయ్యన్న పరామర్శ



రామభద్రరాజు కుటుంబ సభ్యులకు సంతాపం తెలుపుతున్న మాజీ మంత్రి అయ్యన్నపాత్రుడు

కోటవురట్ల : ఏటికొప్పాక సుగర్ ఫ్యాక్టరీ మాజీ చైర్మన్ ఆర్.ఎస్.రామభద్రరాజు కుటుంబ సభ్యులను మాజీ మంత్రి చింతకాయల అయ్యన్నపాత్రుడు శనివారం పరామర్శించారు. తంగేడులోని రామభద్రరాజు నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించారు. ఆయన కుమారుడు సతీష్‌రాజుకు ధైర్యం చెప్పి సంతాపం తెలిపారు. ఆయన వెంట మాజీ ఎమ్మెల్సీ డీవీ సూర్యనారాయణరాజు, డీసీసీబీ మాజీ చైర్మన్ ఆర్.ఎస్.రామచంద్రరాజు, సత్యనారాయణరాజు ఉన్నారు.

ద్విచక్ర వాహనం చోరీపై ఫిర్యాదు

నక్కపల్లి : ఉపమాక రోడ్డులో రెండురోజుల క్రితం ఒక మోటార్ సైకిల్ చోరీకి గురైంది. టీవీ చానల్ విలేకరిగా పనిచేస్తున్న ముద్దా రాజు తన హోండా షైన్ మోటారు సైకిల్‌ను ఇంటి ముందు పార్క్ చేయగా తెల్లవారుజామున చోరీకి గురైందని పోలీసులకు ఫిర్యాదు చేశారు. కాగా ఇటీవల కాలంలో వరుసగా బైక్ దొంగతనాలు జరుగుతుండడంపై శనివారం ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు ఎస్ఐ శిరీషను కలిసి ఆమె దృష్టికి తీసుకొచ్చారు. చోరీలపై గట్టి నిఘా పెట్టి బైకు దొంగలను పట్టుకోవాలని కోరారు. తమకు అందిన ఫిర్యాదులపై కేసులు



బైక్‌ల చోరీపై ఎస్ఐని కలిసిన నక్కపల్లి నాయకులు

నమోదు చేసి, చోరీలపై ప్రత్యేక నిఘా పెట్టామని ఎస్ఐ శిరీష తెలిపారు.

గ్రామీణ రోగులకు మెరుగైన వైద్యం

ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్మూర్తి

అనకాపల్లిటౌన్: స్థానిక ఎన్టీఆర్ వైద్యాలయానికి గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్, వైద్యుడు జి.రామ్మూర్తి అన్నారు. ఆయన శుక్రవారం రాత్రి ఆస్పత్రిని సందర్శించారు. అత్యవసర విభాగం, వార్డుల్లో రోగులకు అందుతున్న సేవలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉష్ణోగ్రతలు అధికంగా ఉండడంతో ఎక్కువ మంది అనారోగ్యానికి గురవుతున్నారని చెప్పారు.

గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చే వారికి సకాలంలో వైద్య సేవలందించి వారి మన్ననలు పొందాలని వైద్య సిబ్బందికి సూచించారు. రోడ్డు ప్రమాదాలు, కొట్లాటల్లో గాయపడిన వారికి వెంటనే వైద్యసేవ లందించడంతో పాటు సమీపంలో ఉన్న పోలీస్ స్టేషన్‌లో తెలియజేయాలని తెలిపారు. ఆస్పత్రిలో అన్నివిభాగాల్లో ఖాళీగా ఉన్న వైద్యులు, సిబ్బంది పోస్టులను భర్తీ చేసినట్టు చెప్పారు. ఈ కార్యక్రమం



అత్యవసర విభాగంలో బాలికను పరీక్షిస్తున్న ఆస్పత్రి అభివృద్ధి కమిటీ డైరెక్టర్ రామ్మూర్తి

లో వైద్యాలయం వైద్యుడు గోపీకృష్ణ, సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ట

నాతవరం: గ్రామాల్లో ఆలయాల నిర్మాణంతో ప్రజల్లో భక్తిభావం పెరుగుతుందని వైస్ ఎంపీపీ మైనం శ్రీనాగగోపి తెలిపారు. చమ్మచింతలో రూ.10 లక్షలతో నిర్మించిన ఆంజనేయస్వామి ఆలయంలో విగ్రహ ప్రతిష్ఠ కార్యక్రమాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిధులతోపాటు గ్రామస్తుల సహకారంతో ఆలయం నిర్మించామన్నారు. దీన్ని సర్వాంగ సుందరంగా తయారు చేసి ఎమ్మెల్యే గణేష్ ఆధ్వర్యంలో ప్రారంభిస్తామన్నారు. సర్పంచ్ వెలకాడ కొండబాబు, ఉప సర్పంచ్ అప్పన దివాణం, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఏఎంఏఎల్ కళాశాల అభివృద్ధికి సహకారం



ప్రమాణం చేస్తున్న పూర్వ విద్యార్థుల సంఘం నూతన కార్యవర్గ సభ్యులు

- పూర్వవిద్యార్థుల సంఘం సభ్యులు

అనకాపల్లి రూరల్: కళాశాల అభివృద్ధికి తమ వంతు సహాయ సహకారాలు అందజేస్తామని ఏఎంఏఎల్ కళాశాల పూర్వ విద్యార్థులు తెలిపారు. శనివారం స్థానిక ఏఎంఏఎల్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమావేశం జరిగింది. సమావేశంలో పూర్వ విద్యార్థుల సంఘం నూతన కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం ఎన్నికైన కొత్త కార్యవర్గ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు.సంఘ కార్యాలయాన్ని ప్రారంభించిన తర్వాత కళాశాల ఆవరణలో గల వ్యవస్థాపకుడు కోరుకొండ లింగమూర్తి విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ పెంటకోట అనూరాధ,పాలకవర్గ సభ్యుడు వాసిరెడ్డి బాలకృష్ణ,విశ్రాంత ప్రిన్సిపాల్ ఎస్ నూకరాజు,బొండాడ రాజు, ఉప తహసీల్దారు సింగంపల్లి వాసు,నిరుజ్జోగి నరసింహమూర్తి, వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

పూర్వ విద్యార్థుల సంఘం నూతన కార్యవర్గం

ఏఎంఏఎల్ కళాశాల పూర్వ విద్యార్థుల సంఘం నూతన కార్యవర్గానికి అధ్యక్షుడిగా బొడ్డేడ అప్పారావు,ఉపాధ్యక్షులుగా కె.ఎస్.ఎస్. శర్మ, పి. రాజేశ్వరప్రసాద్, కోరిబిల్లి లావణ్య,కార్యదర్శిగా పెనుమత్స కృష్ణంరాజు,సహాయ కార్యదర్శులుగా గుర్రం ప్రసాద్,కొణతాల రాజేంద్ర ప్రసాద్,ఐ.ఆర్. గంగాధర్, కోశాధికారిగా వై.జగదీశ్వరరావు,ఎక్స్ అఫీషియో సభ్యులుగా కొల్లూరు మంగరాజు,దాడి శ్రీనివాసరావు,గల్లా జయబాబు,పి.అనూరాధ,కార్యవర్గ సభ్యులుగా బుద్ధ కాశీ విశ్వేశ్వరరావు,కె.ఎస్.వి.సత్యనారాయణ, సీహెచ్ రామచంద్రరావు, బి.ఎస్. సాగర్, కె. రామచంద్రరావు,కె.వి.ఎస్. నాయుడు,జి.పెంటాద్రిరావు,బి.వి. కన్నారావు, టి.సూర్యకళ,ఎ.అమ్మాజీ ఎన్నికయ్యారు.

20న జగన్నాథుని రథోత్సవం

అనకాపల్లిటౌన్: జగన్నాథస్వామి రథోత్సవాన్ని ఈనెల 20న నిర్వహించనున్నట్టు వైఎస్సార్‌సీపీ పార్లమెంట్ పరిశీలకుడు దాడి రత్నాకర్ తెలిపారు. స్థానిక గూడ్స్‌రోడ్డు రహదారిలో ఇంద్రద్యుమ్న హాలులో జరుగుతున్న ఏర్పాట్లను శనివారం ఆయన పరిశీలించారు.

ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈనెల 20వ తేదీ ఉదయం 10 గంటలకు రథోత్సవాన్ని రాష్ట్ర పరిశ్రమలు, వాణిజ్య, ఐటీశాఖ మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఎంపీ సత్యవతి ప్రారంభించనున్నట్టు ఆయన చెప్పారు. ఈనెల19వ తేదీ రాత్రి రుక్మిణీ, సత్యభామ సమేత వేణుగోపాల స్వామి కల్యాణ మహోత్సవం నిర్వహించనున్నట్టు తెలిపారు. గవరపాలెం నుంచి గూడ్స్ రోడ్డు ఇంద్రద్యుమ్న హాలు వరకు రథోత్సవం జరుగుతుందన్నారు. అక్కడ స్వామి వారు తొమ్మిదిరోజుల పాటు వివిధ అవతారాల్లో భక్తులకు



జగన్నాథస్వామి రథోత్సవ కరపత్రాలను ఆవిష్కరిస్తున్న దాడి రత్నాకర్

దర్శనమిస్తారని చెప్పారు. 29వ తేదీ సాయంత్రం 4 గంటలకు స్వామివారు తిరుగురథోత్సవం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా వేడుకల కరపత్రాన్ని ఆవిష్కరించారు.

ఈ కార్యక్రమంలో 80, 81 వార్డుల ఇన్‌చార్జిలు కొణతాల భాస్కర్, పీలా రాంబాబు, దేవాలయం ప్రధాన అర్చకులు బంకుపల్లి సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నేతలు యల్లపు చంద్రమోహన్, దాడి ఈశ్వరరావు, శిలపరశెట్టి బాబి, కాంగ్రెడుల శ్రీరామ్, వియ్యపు శ్రీనివాస్‌యాదవ్, విల్లూరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

వాసవీ ట్రస్ట్ ఆధ్వర్యంలో భోజన ప్యాకెట్ల పంపిణీ

అనకాపల్లిటౌన్: వాసవీ స్వయంసేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో స్థానిక పూడిమడక రహదారిలో భోజన ప్యాకెట్లు, మజ్జిగ, చెరుకురసం, లస్సీ పంపిణీ కార్యక్రమాన్ని శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా వాసవీ స్వయంసేవా ట్రస్ట్ జిల్లా అధ్యక్షుడు కడిమిశెట్టి సతీష్, చైర్మన్ బత్తుల గణపతి మాట్లాడుతూ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏడాది పాటు నిరుపేదలకు పలు సేవాకార్యక్రమాలు నిర్వహించినట్టు చెప్పారు. ఈ ఏడాది ఉష్ణోగ్రతలు ఎక్కువగా ఉండడంతో ఈనెలాఖరువరకు చలివేంద్రాన్ని నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ సభ్యులు బిళ్లపాటి కృష్ణకుమార్, నుదిటిపాటి తాతాజీ, శ్రీధరాల మనోజ్, ప్రకాష్‌గుప్తా, వైఎస్సార్‌సీపీ పట్టణ ప్రధాన కార్యదర్శి గైపూర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



ఉచితంగా మజ్జిగ పంపిణీ చేస్తున్న కడిమిశెట్టి సతీష్, గణపతి